ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీల గందరగోళం మధ్య లోక్‌సభ రేపటికి వాయిదా పడింది.
2. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి, 2040లో భారతీయ సిబ్బందితో కూడిన మిషన్‌ను చంద్రునిపైకి పంపించాలని ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉందని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు.
3. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద - PMVBRY పోర్టల్ అందుబాటులోకి వచ్చింది.
4. 1960 నాటి సింధు జల ఒప్పందం - దేశ జల భద్రత, జాతీయ ప్రయోజనాలను శాశ్వతంగా రాజీ పడేలా చేసే నిర్ణయమని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా విమర్శించారు.

---------------------

**REV EVE LS - ADJOURNED**

వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీల గందరగోళం మధ్య లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. రెండవ వాయిదా తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి సమావేశమైనప్పుడు, స్పీకర్ ఓం బిర్లా సభ తరపున భారత వ్యోమగామి శుభాంషు శుక్లాను అభినందించారు. ఆక్సియం మిషన్-4 కింద అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించిన మొదటి భారతీయుడిగా కెప్టెన్ శుక్లా చరిత్ర సృష్టించారని బిర్లా అన్నారు.

**SB OM BIRLA**

ఆ తర్వాత, 2047 నాటికి వికసిత్ భారత్ కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారతదేశపు మొదటి వ్యోమగామి కెప్టెన్ శుభాంషు శుక్లాపై జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొనాలని సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు. కాగా గందరగోళం మధ్య సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చర్చను ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన దిలీప్ సైకియా నిరసన తెలుపుతున్న సభ్యులను తమ సీట్లకు తిరిగి వెళ్లి ఈ ప్రత్యేక చర్చలో పాల్గొనాలని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికి ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనను కొనసాగించడంతో సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

-------------------------

**REV. LS- ASTRONAUT**

2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి 2040లో భారతీయ సిబ్బందితో కూడిన మిషన్‌ను చంద్రునిపైకి పంపించాలని ప్రభుత్వ నిబద్ధత కలిగి ఉందని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. 2047 నాటికి దేశం - వికసిత్ భారత్‌గా మారాలనే లక్ష్యానికి ముందే ఈ మిషన్లు పూర్తి అవుతాయని మంత్రి చెప్పారు.

**SB JITHENDRA SING**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగామి సుభాంషు శుక్లా మిషన్ సాధించిన విజయాలను మంత్రి ప్రశంసించారు. సుభాన్షు శుక్లా సాధించిన విజయానికి దేశం మొత్తం గర్విస్తోందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలలో అంతరిక్ష రంగంలో ప్రభుత్వం చేసిన కృషిని వివరిస్తూ జితేంద్ర సింగ్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అంతరిక్ష రంగానికి అనేక సంస్కరణలు చేపట్టామని చెప్పారు. చర్చ సందర్భంగా ప్రతిపక్ష ఎంపీల నిరసనపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

## PREZ TRIBAL COMMUNITIES

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'ఆది కర్మయోగి అభియాన్' కింద వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజన వ్యక్తుల బృందం ఈరోజు న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసింది. గిరిజన సంస్కృతి వారసత్వం, జీవనశైలిని కాపాడుకోవాలని రాష్ట్రపతి అన్నారు. గిరిజన వర్గాలకు మద్దతు ఇవ్వాలని, దేశాభివృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని రాష్ట్రపతి కోరారు.

**NSD**

--------------------------

## CHINA FM VISIT

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి రెండు రోజుల భారత పర్యటన నిమిత్తం న్యూఢిల్లీకి వచ్చారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు ఆయన మన దేశాన్ని సందర్శిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, చైనా విదేశాంగ మంత్రి - భారత ప్రత్యేక ప్రతినిధి దోవల్‌తో ప్రత్యేక ప్రతినిధుల చర్చలు నిర్వహిస్తారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, చైనా విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు.

**NSD**

--------------------------

## SHAH-BAJIRAO

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు శ్రీమంత్ బాజీరావు పేష్వా జయంతి సందర్భంగా నివాళులర్పించారు. బాజీరావు పేష్వా మొఘల్ ఆక్రమణదారులను దౌత్యం, వ్యూహంతో సహా బహుళ రంగాలలో ఓడించి, మాతృభూమి భద్రతను అభేద్యంగా మార్చారని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు. బాజీరావు పేష్వా తన జీవితాంతం స్వరాజ్యానికి కట్టుబడి ఉన్నారని, బానిసత్వాన్ని రూపుమాపి, యువతలో స్వరాజ్యం పట్ల విలువలను పెంచారని అమిత్ షా అన్నారు.

**NSD**

--------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

------------------

## PM VIKSIT BHARAT ROZGAR PORTAL

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద - PMVBRY పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతకు రెండు విడతలుగా 15 వేల రూపాయల వరకు, కొత్త ఉద్యోగ అవకాశాల సృష్టించిన యజమానులకు - నెలకు మూడు వేల రూపాయల వరకు ప్రోత్సాహకాన్ని ఈ పథకం అందిస్తుంది. ఈ సంవత్సరం ఎర్రకోట నుండి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రకటించారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం కింద ఈ పథకం రెండు సంవత్సరాల కాలంలో దేశంలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరం ఆగస్టు మొదటి తేదీ నుండి తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని రంగాలలో ఉపాధి కల్పనకు మద్దతు ఇవ్వడం, ఉపాధి, సామాజిక భద్రతను పెంచడం దీని ముఖ్య ఉద్దేశం.

**NSD**

--------------------------

## NADDA- NEHRU WATER TREATY

1960 నాటి సింధు జల ఒప్పందం - దేశ జల భద్రత, జాతీయ ప్రయోజనాలను శాశ్వతంగా రాజీ పడేలా చేసే నిర్ణయమని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈరోజు విమర్శించారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన అతిపెద్ద తప్పులలో ఇది ఒకటి అని నడ్డా ఆరోపించారు. పార్లమెంటును సంప్రదించకుండానే నెహ్రూ - జల ఒప్పందంపై సంతకం చేయడం అత్యంత అభ్యంతరకరమైన అంశమని నడ్డా అన్నారు. ఈ ఒప్పందంపై 1960

సెప్టెంబర్ లో సంతకాలు జరిగాయని. రెండు నెలల తర్వాత మాత్రమే దీనిని పార్లమెంటు ముందు ఉంచారని అన్నారు. నెహ్రూ పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందంపై సంతకం చేసినప్పుడు, సింధు పరీవాహక ప్రాంతంలోని 80 శాతం జలాలను పాకిస్తాన్‌కు ఏకపక్షంగా అప్పగించారని, భారత్ కు కేవలం 20 శాతం వాటా మాత్రమే మిగిలిందని దేశం తెలుసుకోవాలని నడ్డా పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**PAPANNA GOUD**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివంగత విప్లవ నేతకు నివాళులర్పించారు. బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను ఎలా నిర్లక్ష్యం చేసిందో ముఖ్యమంత్రి చెబుతూ... ఈ కోటను చారిత్రక పర్యాటక ప్రదేశంగా పరిరక్షించడానికి అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పునరుద్ఘాటించారు.

**DESK**

-----------------------

**ELECTROCUTED**

జన్మాష్టమి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని రామంతపూర్ నిన్న రాత్రి జరిగిన శ్రీకృష్ణ శోభ యాత్ర ముగింపు సందర్భంగా ఐదుగురు విద్యుత్ ఘాతుకానికి గురై మరణించారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

**DESK**

----------------------

**WEATHER**

రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే 24 గంటల్లో జయశంకర్ పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అత్యంత అప్రమత్తం రెడ్ అలర్ట్ జారీ చేశారు.

**DESK**

----------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------

**SANJIO EP-I 18.08.2025**

**NADDA- NEHRU WATER TREATY**

BJP National President JP Nadda today said that the Indus Water Treaty, 1960, was a decision that permanently compromised India's water security and national interest. In a series of social media posts, Mr. Nadda said, it was one of the biggest blunders of former Prime Minister Jawaharlal Nehru that kept national interest at the altar of personal ambitions.

Mr. Nadda said that the most appalling aspect was that Mr. Nehru signed the Water Treaty without consulting the Indian Parliament. The treaty was signed in September 1960. However, it was placed before Parliament only two months later.

Mr. Nadda said that the nation must know that when Mr. Nehru had signed the Indus Waters Treaty with Pakistan, he had unilaterally handed over 80 per cent of the Indus basin waters to Pakistan, leaving India with just 20 per cent of the share.

**<><>RAHISUDDIEN/1800**

**SANJIO EP-I 18.08.2025**

**PM VIKSIT BHARAT ROZGAR PORTAL**

The Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana (PMVBRY) portal under the Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana has gone live. The scheme will provide incentive of up to 15 thousand rupees in two instalments to newly employed youth and upto three thousand rupees per month per new employee to employers for creation of new job opportunities. Prime Minister Narendra Modi had announced this scheme during his Independence Day address from the Red Fort this year. The scheme under the Employment Linked Incentive Scheme aims to incentivize creation of more than 3.5 Crore jobs in the country over a period of two years. It aims to support employment generation, enhance employability and social security, across all sectors, with special focus on the manufacturing sector from the first of August this year. Employers can visit www.pmvbry.epfindia.gov.in or www.pmvbry.labour.gov.in and complete one-time registration process.
**<>RISHU/DIPENDRA/1756HRS**

**SANJIO EP-I 18.08.2025**
**CHINA FM VISIT**

Chinese Foreign Minister and Member of the Politburo of the Communist Party of China Wang Yi has arrived in New Delhi, on a two-day visit to India. He is visiting India at the invitation of National Security Advisor Ajit Doval. During the visit, the Chinese Foreign Minister will hold the 24th round of the Special Representatives' Talks on the India-China boundary question with India's Special Representative, Mr Doval. External Affairs Minister Dr S Jaishankar will hold a bilateral meeting with his Chinese counterpart.

**<><>RAHISUDDIEN/1749**

**REV EVE LS - ADJOURNED**

Lok Sabha has been adjourned for the day following opposition parties' uproar over various issues. When the House reassembled at 2:00 PM after the second adjournment, Lok Sabha Speaker Om Birla congratulated astronaut and Group Captain of Indian Air Force Shubhanshu Shukla on behalf of the entire House. Mr Birla said that Captain Shukla created history by becoming the first Indian to travel to the International Space Station under Axiom Mission-4. After that he appealed to all the

members of the House to take part in the special discussion on India's first astronaut, Captain Shubhanshu Shukla, aboard the International Space Station, focusing on the critical role of the space programme for Viksit Bharat by 2047. Amid the noisy scene, Science and Technology Minister Dr Jitendra Singh initiated the discussion. Dilip Saikia, who was on the chair, made repeated appeal to the protesting members to go back to their seats and take part in this special discussion, but the opposition members continued with their protest following which he adjourned the House for the day.

**SANJIO::HC EPP**
**18.08.2025**
**REV. LS- ASTRONAUT**

Science and Technology Minister Dr. Jitendra Singh today reiterated the government's commitment to establish an operational Bharatiya Antariksh Station by 2035 and send an Indian crewed mission to the Moon by 2040. He said, these missions will be accomplished prior to the target set to become Vikshit Bharat by 2047. The Minister said this while speaking during a special discussion in the Lok Sabha on India's First Astronaut Aboard the International Space Station - Critical Role of Space programme for 'Viksit Bharat By 2047. The Minister lauded the achievements of astronaut Subhanshu Shukla's historic mission to the International Space Station. He said, the whole country is feeling proud of the accomplishment made by Indian Air Force Group Captain Subhanshu Shukla.

Highlighting the works done by the government in the space sector in the last 11 years, the Minister said, under the leadership of Prime Minister Narendra Modi, several reforms have been taken for the space sector. He said, the space sector has been opened up for the private sector leading to growth in innovation and research. He said, several start-ups are working in the field of space sector. Mentioning the role of the Department of Space and Technology during the Operation Sindoor, the Minister said, the technologies used during the operation also developed during the tenure of the Modi's government. Dr. Singh pointed out that the space sector has played a critical role in the growth of the Indian economy. He also highlighted that research and innovations done in the space sector are playing an instrumental role in different sectors and making the lives of people easier.

The Minister also expressed displeasure over the protest of opposition MPs during the discussion. He said, they have failed to congratulate the space experts and scientists for space achievements.

**<><>PARLIAMENT TEAM/1550 HRS**

**SANJIO EP-I 18.08.2025**

**PREZ TRIBAL COMMUNITIES**

President Droupadi Murmu today met a group of tribal individuals representing various states in New Delhi under the 'Adi Karmayogi Abhiyan' of the Tribal Affairs Ministry. In a social media post, President Murmu said that the invaluable knowledge of the tribal communities, their cultural heritage, and their lifestyle must be preserved. The President further sought support for tribal communities and said that they could become active participants in the country's developmental journey with due respect and dignity.

**<><> RISHU/ ROHAN/1622**

**SANJIO EP-I 18.08.2025**

**SHAH-BAJIRAO**

Union Home Minister Amit Shah paid tribute to Shrimant Bajirao Peshwa on his birth anniversary today. In a message on social media, Mr Shah noted that Bajirao Peshwa defeated Mughal invaders on multiple fronts, including diplomacy and strategy, and made the security of the motherland impenetrable. He added that Bajirao Peshwa remained committed to Swaraj throughout his life. Mentioning his contribution, Mr Shah said that Peshwa destroyed the signs of slavery wherever it existed and lit the lamp of freedom while igniting the value of Swaraj in the minds of the youth.

**<<<>>> RISHU/SAMARTH/1724**